విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

ఆదివారం 01 సెప్టెంబరు 2024 8 పేజీలు

"కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం సంక్షోభంలో పడింది. దేశంలో నరేంద్రమోదీ గ్రాఫ్ రోజు రోజుకూ తగ్గుతోంది. మోదీని మార్చాలని బీజేపీ నేతలే అంటున్నారు. మోదీ తీరుపై ఆర్ఎస్ఎస్ నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. 2109లో బీజేపీకి 300కి పైగా సీట్లు వచ్చాయి. 2024 ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 400సీట్లు సాధిస్తామని మోదీ ఢంకా భజాయించారు. చివరకు 240కే పరిమితం కావాల్సి వచ్చింది. గతంతో పోల్చితే బీజేపీకి 60సీట్లుకు పైగా తగ్గాయి. మోదీ గ్రాఫ్ తగ్గుతోందడానికి ఈ ఫలితాలే నిదర్శనం.

సంక్షోభంలో ఎన్డీయే ప్రభుత్వం

దేశంలో మోదీ గ్రాఫ్ తగ్గుతోంది • బీజేపీకి చంద్రబాబు మద్దతు ఉపసంహరించుకోవాలి

భూ అక్రమాలపై నిష్పక్షపాతంగా విచారణ • యాప్ రుణాలతో వేధించే వారిని కట్టడి చేయండి

- సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ

- వార్త మెయిన్‌లో

విశాలాంధ్ర - దొరవారిసత్రం: ప్రభుత్వం చిన్న, సన్నకారు రైతులకు రాయితీలలో అందించిన పచ్చిరొట్ట విత్తనాల పంపిణీలో అధికారులు పక్షపాతం వహించారు. ప్రభుత్వం అందించిన రాయితీ విత్తనాలు పేద రైతులకు అందించకుండానే అధికారులకు అనుకూలంగా ఉన్న బడా నాయకులకు, భూస్వాములకు మాత్రమే రాయితీ విత్తనాలు అందాయి. మిగిలిన రైతులు పచ్చిరొట్ట విత్తనాల కోసం రైతు సేవా కేంద్రాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం విత్తనాలు లేవంటూ చేతులెత్తేశారు. దొరవారిసత్రం మండల పరిధిలో 11 రైతు సేవా కేంద్రాలు ఉన్నాయి. ఈ సేవా కేంద్రాల పరిధిలో సుమారు 15 వేల ఎకరాలలో వరి, వివిధ రకాల పంటలు వేస్తారు. ఈ పంటలు వేయడానికి ముందుగానే భూములలో భూసారం పెంచడానికి పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగలు, జనుములు, పిల్లిపెసర తదితర రకాల విత్తనాలను పంట పొలాల్లో వేస్తారు. ఈ విత్తనాలను రైతుల కోసం ప్రభుత్వం రాయితీలో అందిస్తుంది.

రాయితీ విత్తనాల పంపిణీలో పక్షపాతం

- సన్న, చిన్నకారు రైతులకు అందని పచ్చిరొట్ట విత్తనాలు
- చేతులెత్తేసిన అధికారులు

2

యూపీఎస్సీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించనున్న యుపీఎస్సీ కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్, నేషనల్ డిఫెన్స్ అకాడమీ, నావెల్ అకాడమీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్లోని డీఆర్ఓ చాంబర్లో శనివారం ఉదయం యూపీఎస్సీ పరీక్ష నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. తిరుపతిలో మూడు పరీక్షా కేంద్రాలలో నిర్వహిస్తున్నామని, ఈ పరీక్షలను ఉదయం, మధ్యాహ్నం నిర్వహించనున్నారని, 821 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని తెలిపారు. ఈ పరీక్షలను ఎటువంటి ఇబ్బందులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షా కేంద్రాలలో అభ్యర్థులకు గదులు, త్రాగు నీరు, లైటింగ్ తదితర వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. పరీక్ష కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదని తెలిపారు. 1వ తేదీన నేషనల్ డిఫెన్స్ అకాడమి - నావెల్ అకాడమీ (2) 2024 పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు గణితం పేపర్ , మధ్యాహ్నం 2 గంటల నుంచి

2

వీధి వ్యాపారులపై జనసేన, టిడిపి నాయకుల

రౌడీయిజం మానుకోవాలి

8లో

మత్తు రహిత తిరుపతే లక్ష్యం : ఎస్పీ

తుపాను నేపథ్యంలో వినియోగదారులు

అప్రమత్తంగా వుండాలి

విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్ల నియామకం

- ఎపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు

విశాలాంధ్ర - తిరుపతి : తుఫాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో విద్యుత్ సరఫరా పర్యవేక్షణకు నోడల్ ఆఫీసర్లను నియమించినట్లు ఎపిఎస్పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎపిఎస్పిడిసిఎల్ పరిధిలో తుఫాను కార ణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడిన సందర్భాల్లో సరఫరా పునరుద్ధరణ పనులను నోడల్ ఆఫీసర్లు పర్యవేక్షిస్తారని తెలియజేశారు. సంస్థ పరిధిలోని అనంతపురం సర్కిల్ కు చీఫ్ జనరల్ మేనేజర్ (ట్రైనింగ్స్) డి. ఎస్. వరకుమార్, నెల్లూరు సర్కిల్ కు చీఫ్ జనరల్ మేనేజర్ (ఎనర్జీ కన్సర్వేషన్, క్వాలిటీ కంట్రోల్) కె. ఆదిశేషయ్య, తిరుపతి సర్కిల్‌కు జనరల్ మేనేజర్ (ఐటి, శాప్) సి. హెచ్. రామచంద్ర రావు, కడప సర్కిల్‌కు జనరల్ మేనేజర్ (క్వాలిటీ కంట్రోల్) పి. మురళి, కర్నూల్ సర్కిల్‌కు జనరల్ మేనేజర్ (కమర్షియల్) ఎస్.కె. ఇస్మాయిల్ అహమ్మద్‌లను నోడల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో సరఫరా పునరుద్ధరణ పనులను వేగవంతం చేయడం కోసం అధికారులు/సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు అందుబాటులో వుండాలని ఆదేశించారు. వర్షం కురుస్తున్న సందర్భాల్లో ప్రజలు విద్యుత్ స్తంభాలను తాకవద్దని, లైన్ల కింద నిల్చోవద్దని సూచించారు. ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు కూలి పోవడం,

2

పంపిణీలో పక్షపాతం

(మొదటి పేజీ తరువాయి) ఈ పచ్చిరొట్ట విత్తనాలను వాడడం ద్వారా పంటలు బాగా పెరిగి దిగుబడులు వస్తాయి. అయితే స్థానిక అధికారులు మాత్రం ఈ సారి వచ్చిన పచ్చిరొట్ట విత్తనాలను అసలైన చిన్న, సన్నకారు రైతులకు అందించకుండానే మాయం చేశారు .దొరవారిసత్రం మండల పరిధిలోని పొలిరెడ్డిపాళ్లెం, తనయాలి, తల్లంపాడు తదితర రైతు సేవా కేంద్రాల పరిధిలో ఉన్న రైతులకు ఒక్క కేజీ విత్తనాలు కూడా అందించలేదు. దీంతో రైతులు రైతు సేవా కేంద్రాలు చుట్టూ పచ్చిరొట్ట విత్తనాల కోసం పరుగులు తీస్తున్నా అధికారులు మాత్రం లేవంటూ చేతులెత్తేశారు. ఈ విషయంపై వ్యవసాయాధికారిణి జ్యోతిర్మయిని వివరణ కోరగా ప్రభుత్వం 650 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు అందించింది. ఈ విత్తనాలు కొందరికి అందజేశాము. పొలిరెడ్డిపాళ్లెం, తల్లంపాడు, తనయాలి తదితర గ్రామాల పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రాలకు విత్తనాలను పంపిణీ చేయలేదు. ప్రభుత్వం నుండి విత్తనాలు అందగానే పంపిణీ చేస్తామని తెలిపారు.

యూపీఎస్సీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి) సాయంత్రం 4.30 గంటల వరకు సెషన్ జనరల్ ఎబిలిటీ పేపర్ ఉంటుందని తెలిపారు. అలాగే కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ (2) 2024 పరీక్షలకు సంబంధించి ఉదయం 9 నుంచి 11 వరకు ఇంగ్లీష్ పేపర్, జనరల్ నాలెడ్జ్ పేపర్ మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు ఉంటుందని, ఎలిమెంటరీ గణితం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుపీఎస్ సెక్షన్ ఆఫీసర్ శశి భూషణ్, తిరుపతి ఆర్డీఓ నిశాంత్ రెడ్డి, సెట్విన్ సీఈవో మురళీకృష్ణ, ఏపీఎంఐపీ సతీష్, డీఎంహెచ్ఓ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.పరీక్షా కేంద్రాలు 1) 50005 శ్రీ పద్మావతి గర్ల్స్ హై స్కూల్, వెస్ట్ చర్చ్ రోడ్డు, బాలాజీ కాలనీ తిరుపతి. (కంబైండ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్ష (2) 2024 కేంద్రం) 2) 50001 శ్రీ పద్మావతీ మహిళా జూనియర్ కాలేజ్ (వింగ్ -), తిరుపతి (నేషనల్ డిఫెన్స్ అకాడమి నావెల్ అకాడమి పరీక్ష (2) 2024 కేంద్రం) 2) 50002 శ్రీ పద్మావతీ మహిళా జూనియర్ కాలేజ్ (వింగ్ -బి),తిరుపతి(నేషనల్డిఫెన్స్అకాడమి-నావెల్అకాడమి పరీక్ష (2) 2024 కేంద్రం).

అప్రమత్తంగా వుండాలి

(మొదటి పేజీ తరువాయి) లైన్లు తెగిపడడం లాంటి సంఘటనలను గుర్తించినట్లయితే తక్షణమే సమీపంలోని విద్యుత్ శాఖ అధికారులు/సిబ్బందికి గానీ లేదా టోల్ ఫ్రీ నంబర్లు: 1912 లేదా 1800 425 155333కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. అదేవిధంగా సంస్థ వాట్సాప్ నంబరు: 91333 31912కు చాట్ చేయడం ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవచ్చని సూచించారు.

పింఛన్లు పంపిణీ.. వృద్ధులలో ఆనందం

విశాలాంధ్ర - బుచ్చినాయుడుకండ్రిగ : ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ప్రతి నెల ఒకటో తేదీనే పింఛన్లు, జీతాలను ఇవ్వాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సంగతి తెలిసిందే. దీనికి తగ్గట్టుగానే పింఛన్లు, జీతాలను ఇస్తోంది. అయితే సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడంతో... పింఛ న్లను శనివారం ఒక రోజు ముందుగానే పంపిణీ చేశారు. ఇన్చార్జి ఎంపీడీవో త్రివిక్రమరావు పంచాయతీ కార్య దర్శు లకు, సచివాలయం సిబ్బందికి ఆదేశించడంతో, కూటమి ప్రభుత్వం నిర్ణయించినట్లుగానే ఈ ఉదయం ఐదు గంటల నుంచి నుంచి పింఛన్ల పంపిణీ కొనసాగింది. ఉదయం నుంచే వేగంగా పింఛన్లను అందజేసారు దీంతో వృద్ధులలో ఆనందం, దివ్యాంగులలో రెట్టింపు కలిగింది. ఈరోజు ఇప్పటి వరకు 70 శాతం పింఛన్ల పంపిణీ పూర్తయింది. సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్ల పంపిణీ జరుగుతోంది. మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ, సచివాలయం సిబ్బంది హేమాద్రి, నీర్పాకోటలో వీఆర్వో జగదీష్, లు పంపిణీ చేశారు.

ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్, పొలంబడిపై శిక్షణ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: తిరుపతి కలెక్టరేట్ మీటింగ్ హాల్లో చిత్తూరు, తిరుపతి జిల్లాలకు చెందిన సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారులకు ఇండియా గుడ్ అగ్రికల్చర్ ప్రాక్టీసెస్ (ఇండ్ గ్యాప్), పొలంబడి అంశాలపై ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో తిరుపతి జిల్లా వ్యవసాయ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ.. రాబోయే రబీ- 2024 సీజన్లో ప్రతి మండలంలో ఒక జీఏపీ పొలంబడి, ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్ చేయాల్సి ఉందన్నారు. ఇందులో భాగంగా రైతులకు మెరుగైన వ్యవసాయ విధానాలు, అవసరం మేరకు ఎరువులు, పురుగుల మందులు వాడటంపై అవగాహన కల్పించి వారు పండించిన ఉత్పత్తులను ధ్రువీకరించి మార్కెట్లో రైతులు అధిక ధరలకు అమ్ముకోవడానికి అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ అధికారులు వెంకటేశ్వర్లు, సహాయ వ్యవసాయ సంచాలకులు కిరణ్మయి మాట్లాడుతూ.. గ్యాప్ పొలంబడి, ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్ విధివిధానాలు, రైతులు పాటించవలసిన మెరుగైన వ్యవసాయ పద్ధతులు, రికార్డుల మెయింటెనెన్స్, రైతుల సంబంధిత ఎఫ్పీఓల ద్వారా అనుసంధానం చేయడం గురించి వివరించారు. ఇండ్ గ్యాప్ సర్టిఫికేషన్ ఇన్ స్పెక్టర్ వెంకట్రావు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అధికారులు మెయింటైన్ చేయవలసిన రికార్డులు, చెక్ లిస్టుల గురించి వివరించారు.

పండుగలా పింఛన్ పంపిణీ

- తొలి రోజే దాదాపుగా పూర్తి
- ఉత్సాహంగా పాల్గొన్న తెలుగు తమ్ముళ్లు
- మేదరపల్లిలో ఎమ్మెల్యే పులివర్తి నాని చేతుల మీదుగా అందజేత

విశాలాంధ్ర-ఎర్రావారిపాళ్యం: ప్రతి నెలా అందించే సామాజిక పింఛన్ పంపిణీ పండుగ వాతావరణంలో జరిగింది. ఒక్క రోజు ముందే చేపట్టిన పంపిణీ తొలి రోజే దాదాపుగా పూర్తైంది. అధికారులు, సచివాలయ సిబ్బంది సమన్వయంతో శనివారం వేకువ జామున నుంచే పింఛన్ పంపిణీని ప్రారంభించారు. తెలుగు తమ్ముళ్లు స్వయంగా పాల్గొని సిబ్బందికి తోడ్పాటు అందించారు. మండలంలో 4832మంది సామాజిక పింఛన్ దారులుండగా 97శాతం మందికి పింఛన్లు అందించారు. పేదల కష్టాలు తీరుస్తాం: పులివర్తి నాని నిరుపేదల కష్టాలు తీర్చేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు. శనివారం ఎర్రావారిపాళ్యం పంచాయతీ మేదరపల్లిలో ఆయన పింఛన్ పంపిణీలో పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ నగదును అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని, కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఆ దిశగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని చెప్పారు. ఒక రోజు ముందే పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి అవ్వతాతలకు భరోసా ఇచ్చినట్లు తెలిపారు. పింఛన్ పంపిణీలో కమ్మల్ల టాప్ సామజిక పింఛన్ లబ్ధిదారులకు సొమ్ము అందజేసేందుకు వేకువ జామున నుంచే అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండలంలో 11సచివాలయాల పరిధిలో 4832మంది లబ్ధిదారులుండగా శనివారం ఉదయం 8.30గంటలకు 5 పంచాయతీల్లో 94శాతం పైగా పంపిణీ పూర్తి చేశారు. సాయంత్రం 5గంటల వరకు 98శాతం పంపిణీ పూర్తి చేసి మండలంలో కమ్మల్లయ్యగారిపల్లి పంచాయతీ మొదటి స్థానంలో నిలిచింది.

'నారాయణ'లో మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - గూడూరు: గూడూరు పట్టణంలోని నారాయణ ఇంజనీరింగ్ కళాశాల నందు గూడూరు ఎన్.ఎస్.ఎస్ యూనిట్ , ఇ.ఎస్. ఐ వారి ఆధ్వర్యంలో మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిధి గా డాక్టర్. విజయకుమారి పాల్గొన్నారు.నారాయణ ఇంజనీరింగ్ కళాశాల లోని 250 అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది కి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. వి. రవిప్రసాద్ మాట్లాడుతూ మారుతున్న జీవన శైలి నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని పేర్కొన్నారు .నిత్యం వ్యాయామాన్ని అలవాటు చేసుకోవటంతో పాటు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ విక్సేశన రెడ్డి , ఎన్.ఎస్.ఎస్ అధికారి . కోటేశ్వర్ రావు , సుధీర్ ,తదితరులు పాల్గొన్నారు.

97.56 శాతం పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండలంలో శనివారం ఒక్కరోజే 97.56శాతం సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేసినట్లు ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. మండలంలో 6,640 పింఛను లబ్ధిదారులు ఉండగా... ఇందులో మొదటి రోజే 6,478మందికి పింఛన్లు పంపిణీ చేశామన్నారు. ఇంకా 162మందికి పింఛన్లు పంపిణీ చేయాల్సి ఉందన్నారు. వీరికి సోమవారం పింఛన్లు అందజేయనున్నట్లు సురేష్ బాబు తెలిపారు.

మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయండి

విశాలాంధ్ర - పుంగనూరు: సెప్టెంబర్ రెండో తేదీన పట్టణంలోని బిఎంఎస్ క్లబ్ ఆవరణం నందు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి ఎ.మధుబాల పేర్కొన్నారు ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి అవసరమైన రక్తాన్ని అందించడం కోసం ఇందులో అభాగ్యులను కాపాడ కోవడం కోసం ఈ మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు ఈ రక్తదాన శిబిరానికి అనేక మంది యువత పాల్గొని రక్తం దానం చేయాలని కోరుతున్నామన్నారు అదేవిధంగా ఉద్యోగులు తమ వంతు సహాయంగా రక్తాన్ని అందించాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం అసోసియేట్ అధ్యక్షులు నాగే నాయక్ సహాయ కార్యదర్శి అక్బర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భద్రతా పింఛన్ల పంపిణీ

విశాలాంధ్ర-తొట్టంబేడు: ప్రభుత్వ ఆదేశాల మేరకు తొట్టంబేడు మండలంలో శనివారం సామాజిక భద్రతా పింఛన్లు పంపిణీ చేసినట్లు టీడీపీ మండల అధ్యులు గాలి మురళినాయుడు తెలిపారు. మండలంలోని కొనతనేరి, ఇలగనూరు పంచాయ తీల్లో జరిగిన పంపిణీ కార్యక్రమంలో తాను పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒకరోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది పల్లవి, ఆరీఫ్, మాజీ సర్పంచ్ మధు నాయుడు, కస్తూరయ్య తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండండి : ఎస్ఐ



విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : నేటి సమాజంలో మోసాలకు పాల్పడుతున్న సైబర్ నేరగాళ్ళు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రామాంజనేయులు అన్నారు. శనివారం మండలంలోని కుప్పం బాదూరు పంచాయతీ ఒడ్డి కాల్వ దళితవాడలో మండల స్థాయి అధికారులు పౌర హక్కులు పై దళితులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామాంజనేయులు మాట్లాడుతూ సెల్ ఫోన్ కి సైబర్ నేరగాళ్ళు మోసాలు చేసేందుకు లింకులు పంపిస్తూ ఉంటారు, అందులో బ్లూ అక్షరాలతో లింక్ ను ఓపెన్ చేసి చూడరాదు. నేరగాళ్లు ఫోన్ చేసి మీ సెల్ ఫోనుకు ఓటీపి వచ్చింది చెప్పండి అని అడిగితే చెప్పొద్దన్నారు. గ్రామాలలో మద్యం బెల్టు షాపుల నిర్వహణ, నాటు సారా తయారీ విక్రయాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. తహసిల్దార్ వెంకటరమణ మాట్లాడుతూ దళితులకు సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే రెవెన్యూ అధికారులు దృష్టికి తీసుకురావాలని కోరారు. 18 సంవత్సరాల వయసు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలన్నారు. దళితవా డలో తాగునీరు, మురుగునీటి కాలువల సమస్య ఉంటే వెంటనే ఎంపీడీవో కార్యాలయానికి ఫిర్యా దు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన అందరికీ అందుతు న్నాయా. .....?లేదా.....? అడిగి అని తెలుసుకున్నారు కుప్పం బాదురు ట్రాన్స్కో అసిస్టెంట్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్ రామ్మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీలకు ఇస్తున్న ఉచిత కరెంటు పై అవగాహన కల్పించి, విద్యుత్ సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని గ్రామస్తులను కోరారు.

ప్రతి అర్జీ పరిశీలించి

న్యాయం చేసే బాధ్యత అధికారులదే

- పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

విశాలాంధ్ర- సత్యవేడు: వివిధ సమస్యలపై ప్రజల నుంచి వచ్చే ప్రతి అర్జీని పరిశీలించి న్యాయం చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నట్టు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం గుర్తు చేశారు. శనివారం మండల పరిధిలోని వెంకటరాజులకండ్రిగ గ్రామంలో గ్రామ సర్పంచ్ సుజాత అధ్యక్షతన ఎంపీడీవో చంద్రశేఖర్ పర్యవేక్షణలో పలువురు లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పథకంలో పింఛన్ సొమ్ము పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది అరుం ధతి వాడలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిమూలం మాట్లాడుతూ సమస్యలపై వస్తున్న అర్జీలను ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే బాధ్యతను అధికారులు తీసుకోవాల న్నా రు. అంతే తప్ప ప్రజల నుంచి వచ్చే అర్జీలను బుట్టదాకల చేసి వారిని ఆఫీసుల చుట్టూ తిప్పించుకోవద్దన్నారు. నియోజకవర్గ అభి వృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ముందుకె ళ్లాలన్నారు.ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఆదివారం సెలవు రోజు కావడంతో ఒకరోజు ముందు గానే ఆగస్టు 31న పింఛన్ సొమ్ము పంపిణీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. అలాగే అనారోగ్యానికి గురైనప్పుడు ఎవరైనా సరే ప్రైవేట్ హాస్పిటల్ కి వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు పెట్టాల్సిన అవసరం లేదు అన్నారు.అంతకుమునుపు గ్రామంలో పలువురు లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్థానిక టిడిపి నేతలతో కలిసి పంపిణీ చేశారు.అనంతరం అది అరుంధతి వాడలో పర్యటించి డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించారు. మురుగు కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ ను కోరారు.కాగా వి ఆర్ కండ్రిగ గ్రామంలో పంచా యతీ సెక్రటరీ యుగంధర్, వినోద్,షణ్ముగం తదితర సచివాలయ సిబ్బంది 142 మంది లబ్ధిదారులకు పింఛన్ సొమ్ము పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్, ఆడిటర్ రోశయ్య,మురళి(కోళ్ల చిన్న), ప్రభాకర్ రెడ్డి,శశి నాయుడు,అరుల్ నాదన్,లోకయ్య రెడ్డి,సుబ్రహ్మణ్యం రాజు,తులసి రామ్,చిట్టి రెడ్డి, రమణ,జనసేన నాయకుడు బాలమురళీకృ ష్ణ,ఎస్ఐ రామస్వామి,ఎంఈఓ రవి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన పెన్షన్ల ఘనత చంద్రబాబుదే

– గూడూరు ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్

విశాలాంధ్ర – గూడూరు: ఎన్నికల క్రమంగా ఇచ్చిన హామీ మేరకు గెలిచిన నెలలోనే పెన్షన్లను పెంచి అందించిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుదేనని రాబోయే రోజుల్లో తెలుగుదేశం ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ పేర్కొన్నారు. గూడూరు పట్టణం లోని 24వ వార్డులో ఎమ్మెల్యే సునీల్ కుమార్ లబ్ధిదారులకు పెన్షన్లను అందజేశారు. స్థానికులు వీధిలైట్లు శానిటేషన్ పలు సమస్యలను ఎమ్మెల్యేకు వివరించారు .తక్షణమే సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు గెలిచిన నెలలోనే వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచి ముఖ్యమంత్రి చంద్రబా బునాయుడు అందించారని గుర్తు చేశారు. గత వైసిపి ప్రభుత్వం లో నాలుగు సంవత్సరాలు కొంచెం కొంచెం పెంచి ఇచ్చారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి నిధులు ఎక్కువగా వస్తున్నాయని రాబోయే రోజుల్లో అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని వెల్లడించారు. స్థానికులు పలు సమస్యలు తెలియజేశారని వెంటనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ,నాయకులు బిల్లు చెంచురామయ్య ,ఇబ్రాయిల్ ,రహీం ,గాయం రమణయ్య ,తదితరులు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర – కార్వేటినగరం : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అవ్వ, తాతలు, వికలాంగులు, వృద్ధులు ఒక్కరోజు ఎన్టీఆర్ భరోసా ముందు గా ఇవ్వడం మాకు ఎంతో సంతోషంగా ఆనందంగా ఉందని సీఎం చంద్రబాబు నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్వేటి నగరంలో నియోజకవర్గ కాపు సంక్షేమ అధ్యక్షులు కే ప్రసాద్ పెన్షన్ ను పంపిణీ చేశారు. అదేవిధంగా బీసీ సంఘ అధ్యక్షులు రవి యాదవ్, జనసేన ఇన్చార్జ్ పొన్నా యుగంధర్, జగన్నాథం, సంధాని, అదేవి ధంగా కే.పి.అగ్రహారంలో జిల్లా తెలుగు యువత కార్యదర్శి బీగాల రమేష్, కొల్లగుంటలో వైస్ సర్పంచ్ విజయ, పవన్ కుమార్, జ య చంద్ర , సిడి కండి గ్రామంలో దాసరి గణేష్,చిన్న కుప్పారెడ్డి నరేష్, శ్రీనివాసులు యాదవ్, పంపిణీ చేశారు అలాగే కేఎం పురంలో ధనంజయరాజు, సోమశేఖర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలురు టిడిపి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పనిచేస్తు న్నారని పేర్కొన్నారు. రాష్ట్రం అప్పులలో ఉన్నప్పటికిని ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటున్నారని ఆనందం వ్యక్తం చేశారు.

ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం

- తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్

విశాలాంధ్ర - గూడూరు : ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం అని తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ పేర్కొన్నారు. శనివారం గూడూరు పట్టణం లోని టవర్ క్లాక్ సెంటర్ వద్ద తిరుపతి మాజీ ఎంపీ చింతా మోహన్ విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎస్సీ ల వర్గీకరణ దేశానికే ప్రమాదమని పేర్కొన్నారు. వర్గీకరణ విష యంలో జోక్యం చేసుకొని బంగ్లాదేశ్ లో ప్రభుత్వం కూలిపోయిం దన్నారు.. వర్గీకరణ విషయంపై మోడీ చంద్రబాబు ఇద్దరు కలిసి కుట్రపన్నారని ఆరోపించారు. పవిత్రమైన తిరుమల తిరుపతి దేవస్థానం లో కొట్లాది రూపా యలు ధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని పేర్కొన్నారు. .విఐపి బ్రేక్ దర్శ నాల టికెట్లను కొంతమంది దళారులు బ్లాక్ లో అమ్ముకోవడం దారుణమైన విషయమని తెలిపారు.ముంబై స్టాక్ ఎక్స్చేంజ్ కేంద్రంగా బీజేపీ రెండు లక్షల కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని అన్నా రు.చంద్రబాబు అన్న క్యాంటీన్ల పేరుతో పేద ప్రజలను దగా చేస్తున్నారని తెలిపారు.. సెప్టెంబర్ 6 వ తేదీ తమ్మిన పట్నంకు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ విభజన హామీ చట్టంలోని దుగరాజ పట్నం ఓడరేవుకు శంకుస్థాపన చేయాలని డిమాండ్ చేశారు.వైసీపీ అధికారం కోల్పోవడంతో నాయకులు పార్టీలో ఉండలేక రాజీనామాలు చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్రామకృష్ణారావు , దర్శి నాగ భూషణం, తాజుద్దీన్, తదితరులు పాల్గొన్నారు .

రాష్ట్ర డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిద్దాం

విశాలాంధ్ర - పుంగనూరు: పట్టణంలో జనసేన పార్టీ నేతలు సమావేశమై శనివారం రోజున మీడియా సమావేశం నిర్వహిం చారు ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల రమణ మాట్లాడుతూ వచ్చేనెల రెండవ తేదీన రాష్ట్ర డిప్యూటీ సీఎం జనసేన పార్టీ జాతీయ అధ్యక్షులు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మ దిన వేడుకలును పట్టణ మరియు మండల పరిధిలో మొదటగా గోకుల్ సర్కిల్ నందు కేక్ కట్ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు అదేవిధంగా భీమ్ గాని పల్లి సర్కిల్ ఎంసిపల్లి సర్కుల్ కుదవ పల్లి క్రాస్ సుగాలిమిట్ట సర్కిల్ పాలెంపల్లి సర్కిల్ సింగర్ గుంట సర్కిల్ మాగండపల్లి ప్రాంతాల్లో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానుల సమక్షంలో కేకులు కట్ చేయడంతో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుం దన్నారు అందరూ తరలివచ్చి ఆ ప్రాంతాల్లో జరిగే కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి జిల్లా ప్రోగ్రామ్ సెక్రెటరీ చైతన్య రాయల్ రూరల్ ప్రధాన కార్యదర్శి హరినాయక్ నాయకులు వెంకటేష్ శ్రీరాములు శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో పెన్షన్‌లు పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరు ప్రాంతంలో టీడీపీ మహిళ ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మట్టం శ్రావణి మాట్లాడుతూ పెంచిన పెన్షన్ ఘనత చంద్ర బాబుకే చెందు తుందన్నారు. త్వరలోనే రాష్ట్రం లో టీడీపీ ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తారన్నారు. టిడిపి హయాంలోనే రాష్ట్ర భివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యరమాపు హేమంత్ రెడ్డి , కటికాల శ్రీనివాసులు , తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర - వి.కోట : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రసాయన శాస్త్రం కెమిస్ట్రీని బోధించుటకు అతిథి అధ్యాపక (కాంట్రాక్టు) పోస్టుకు దరఖాస్తు ను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. బాలకృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. రసాయన శాస్త్రం లో 50 శాతం మార్కులు సాధించి ఉన్న ఆశక్తి గల అభ్యర్థులు సెప్టెంబర్ నెల మూడో తేది లోపల దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

ఎన్డీయే పాలనతో ప్రజలకు భరోసా లభించింది

-గాలి జీవరత్నం నాయుడు

విశాలాంధ్ర -పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు ఇచ్చిన మాట ప్రకారం వృద్ధులకు పింఛను రూ.4వేలకు పెంచి, వికలాంగులకు రూ.6వేలకు, శాశ్వత అంగవైకల్యంతో పడకపడిన వారికి రూ.15వేలకు పెంచ డంతో.. ఎన్డీయే పాలనతో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు భరోసా లభించిందని పుత్తూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు పేర్కొన్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా పుత్తూరు మున్సిపాలిటీ 20వ వార్డు కళ్యాణ పురం ఎస్టీ కాలనీ నందు వెల్ఫేర్ సెక్రెటరీతో కలిసి పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు లబ్దిదారులకు పెన్షన్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ ఈశ్వర్ యాదవ్, టీడీపీ నాయకులు దశరథరామయ్య,కనకయ్య,రమేష్,చిలకమ్మతదితరులుపాల్గొన్నారు.

అరుంధతి వాడ స్మశానానికి దారి వసతి కల్పించండి

విశాలాంధ్ర – సత్యవేడు: ఆది అరుంధతి వాడ స్మశానానికి దారి వసతి కల్పిం చాలని కాలనీ యువకులు పలువురు విన్నవించారు.శనివారం మండల పరిధిలోని వెంకట రాజుల కండ్రిగ గ్రామంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను పలువురు అరుంధతివాడ యువకులు కలిసి స్మశాన సమస్యను వివరించారు.స్మశానానికి దారి వసతి లేకపోవడం వల్ల ఇబ్బందులు పడుతున్నామన్నారు.ఆది అరుంధతి వాడలో చనిపోయిన సవాలను స్మశానానికి తీసుకెళ్లాలంటే పట్టా భూములపై వెళ్లాల్సి ఉందన్నారు.అయితే చనిపోయిన వారిని స్మశానానికి తీసుకెళ్లాలంటే భూ హక్కుదారులు అనుమతించడం లేదన్నారు.అందువల్ల స్మశానానికి దారి వసతి కల్పించి ఇబ్బందులను తొలగించాలని విన్నవించారు.ఈ మేరకు వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు యువకులు సమర్పించారు.దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ స్మశానానికి దారి వసతి కల్పించే విషయంలో సాధ్యాసాధాలను పరిశీలిం చాలని సంబంధిత ఇంచార్జ్ ఆర్ఐ సురేష్ను కోరారు.అవసరమైతే స్మశానానికి దారి కోసం రెవెన్యూ అధికారులు పట్టా భూయజమానులతో మాట్లాడాలన్నారు.ఇప్పటికే తాను ప్రతి గ్రామంలోనూ స్మశానానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ను కోరడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల అధ్యక్షులు పరమశివం,మాజీ ఎంపీపీ మస్తాన్,ఆడిటర్ రోశయ్య,మురళి(కోళ్ల చిన్న), మోహన్,ప్రభాకర్ రెడ్డి,శశినాయుడు,అరుల్ నాదన్,లోకయ్య రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు,తులసి రామ్,చిట్టి రెడ్డి,రమణ,జనసేన నాయకుడు బాలమురళీకృష్ణ,ఎస్ఐ రామస్వామి,ఎంఈఓ రవి తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు పట్టణాభివృద్ధి సంస్థ

CHUDA-PLNG/51/2024-WPRS2-CHUDA, **Dt: 31.08.2024**

హెచ్చరిక

ప్రజలకు తెలియజేయడము ఏమనగా ఈ క్రింది జాబితాలో పొదుపరచిన స్థలము/ప్లాట్లు ఎటువంటి అనుమతులూ లేకుండా అనధికారముగా లే అవుట్లు వేసియున్నారు.

Chittoor District

క్ర.సం.	అనధికార లే అవుట్ పేరు	విస్తీర్ణము (ఎకరాలలో)	సర్వే నెంబరు	గ్రామము	మండలము	జిల్లా
1	2	3	4	5	6	7
1	Giri	Ac.2.3	267 part	Thumba kuppam	Bangarupalem	Chittoor
2	Arunamal reddy	Ac. 1.64 cents	340/3A,340/4A, 340/4A1,340/3& 273/1B	Thumba kuppam	Bangarupalem	Chittoor
3	Whom so ever it may be	Ac. 1.4 cents	116 Part	Paleru	Bangarupalem	Chittoor
4	Whom so ever it may be	Ac. 0.7 cents	50 part	Karidivaripalli	Bangarupalem	Chittoor
5	Whom so ever it may be	Ac. 4.2 cents	22 part	Karidivaripalli	Bangarupalem	Chittoor
6	Whom so ever it may be	Ac.0.70 cents	347 part	Nalagampalli	Bangarupalem	Chittoor
7	Whom so ever it may be	Ac. 1.20 cents	348 part	Nalagampalli	Bangarupalem	Chittoor
8	Whom so ever it may be	Ac. 0.60 cents	42 part	Dakshina Brahmana Palle	Gudipala	Chittoor
9	Whom so ever it may be	Ac. 2.50 cents	181	Arthala Rv	Chittoor Rural	Chittoor
10	Whom so ever it may be	Ac. 2.50 cents	169	Arthala Rv	Chittoor Rural	Chittoor
11	Whom so ever it may be	Ac. 1.50 cents	509	Diguvamasa palli GP	Chittoor Rural	Chittoor
12	Whom so ever it may be	Ac. 0.30 cents	559 part	Vallivetivari palli Rv	Pulicherla	Chittoor
13	Whom so ever it may be	Ac. 1.00 cents	14 part	Reddivari palli	Pulicherla	Chittoor
14	Whom so ever it may be	Ac. 2.50 cents	159 part	Reddyvari palli	Pulicherla	Chittoor
15	Whom so ever it may be	Ac. 1.00 cents	35 part	Devalampeta	Pulicherla	Chittoor
16	Whom so ever it may be	Ac. 1.00 cents	146 part	Ramireddi gari palli Rv	Pulicherla	Chittoor
17	Whom so ever it may be	Ac. 1.00 cents	309 part	Kallur	Pulicherla	Chittoor
18	Whom so ever it may be	Ac. 3.45 cents	206 part and 209 part	Kallur	Pulicherla	Chittoor
19	Whom so ever it may be	Ac. 0.30 cents	210 part	Kallur	Pulicherla	Chittoor
20	Whom so ever it may be	Ac. 0.60 cents	213 part	Kallur	Pulicherla	Chittoor
21	Whom so ever it may be	Ac. 0.70 cents	205 part	Kallur	Pulicherla	Chittoor
22	Whom so ever it may be	Ac. 2.00 cents	203 part	Kallur	Pulicherla	Chittoor
23	Whom so ever it may be	Ac. 2.60 cents	274&275 part	Kallur	Pulicherla	Chittoor
24	Whom so ever it may be	Ac. 1.80 cents	51 part	Kallur	Pulicherla	Chittoor
25	Whom so ever it may be	Ac. 3.80 cents	70 part	Kallur	Pulicherla	Chittoor
26	Whom so ever it may be	Ac. 2.00 cents	31 part	Kallur	Pulicherla	Chittoor
27	Whom so ever it may be	Ac. 3.00 cents	29 part	Kallur	Pulicherla	Chittoor
28	Whom so ever it may be	Ac. 1.00 cents	145 part	Kallur	Pulicherla	Chittoor
29	Whom so ever it may be	Ac. 0.50 cents	43 part	Irala	Irala	Chittoor
30	Whom so ever it may be	Ac. 6.50 cents	1154,1155	Polakala	Irala	Chittoor
31	Whom so ever it may be	Ac. 1.20 cents	26	Venkata Samudra Agraharam	Irala	Chittoor
32	Whom so ever it may be	Ac. 1.00 cents	442,443, 444 parts	Morampalli	Irala	Chittoor
33	Whom so ever it may be	Ac. 1.25 cents	795 part	Patnam	Thavanampalli	Chittoor
34	Whom so ever it may be	Ac. 0.55 cents	469 part	Patnam	Thavanampalli	Chittoor
35	Whom so ever it may be	Ac. 0.20 cents	409 part	Patnam	Thavanampalli	Chittoor
36	Whom so ever it may be	Ac. 4.0 cents	451	Patnam	Thavanampalli	Chittoor
37	Whom so ever it may be	Ac. 0.40 cents	761 Part	Patnam	Thavanampalli	Chittoor
38	Whom so ever it may be	Ac. 1.50 cents	218 Part	Patnam	Thavanampalli	Chittoor
39	Whom so ever it may be	Ac. 0.20 cents	241 part	Gundupalli	Thavanampalli	Chittoor
40	Whom so ever it may be	Ac. 1.40 cents	75 part	Thavanampalli	Thavanampalli	Chittoor
41	Whom so ever it may be	Ac.1.90 cents	124 part	Thavanampalli	Thavanampalli	Chittoor
42	Whom so ever it may be	Ac. 2.60 cents	127&128part	Thavanampalli	Thavanampalli	Chittoor
43	Whom so ever it may be	Ac. 1.1 cents	151	Siddareddy Palle	Yadamari	Chittoor
44	Whom so ever it may be	Ac. 3.50 cents	113	Bodaguttapalli	Yadamari	Chittoor
45	Whom so ever it may be	Ac. 3.50 cents	273,274	184 Gollapalli	Yadamari	Chittoor
46	Whom so ever it may be	Ac. 2.50 cents	103	Zangala palli	Yadamari	Chittoor
47	Whom so ever it may be	Ac. 3.00 cents	104	Zangala palli	Yadamari	Chittoor
48	Whom so ever it may be	Ac. 2.50 cents	118	Zangala palli	Yadamari	Chittoor
49	Whom so ever it may be	Ac. 3.00 cents	119	Zangala palli	Yadamari	Chittoor
50	Whom so ever it may be	Ac. 2.50 cents	220	Zangala palli	Yadamari	Chittoor
51	Whom so ever it may be	Ac. 2.25 cents	221	Zangala palli	Yadamari	Chittoor
52	Whom so ever it may be	Ac. 3.50 cents	215	Zangala palli	Yadamari	Chittoor
53	Whom so ever it may be	Ac. 2.50 cents	273	Zangala palli	Yadamari	Chittoor
54	Whom so ever it may be	Ac. 2.50 cents	274	Zangala palli	Yadamari	Chittoor
55	Whom so ever it may be	Ac. 1.50 cents	100	Kottalam	Yadamari	Chittoor
56	Whom so ever it may be	Ac. 3.00 cents	137	Madhavaram	Yadamari	Chittoor
57	Whom so ever it may be	Ac. 2.10 cents	121,122,123	Madhavaram	Yadamari	Chittoor
58	Whom so ever it may be	Ac. 2.50 cents	12,14	Patrapalli	Yadamari	Chittoor
59	Whom so ever it may be	Ac. 3.00 cents	461,499	Yadamari	Yadamari	Chittoor

కావున పైన తెలియపరచిన లే అవుట్ల నందు స్థలము లేక ప్లాట్లు కొనుగోలు చేయుట చట్టవిరుద్ధము మరియు ఈ ప్లాట్లకు అమ్మకము, కొనుగోలుకు వీలు లేకుండా రిజిస్ట్రేషన్లు చేయబడవు మరియు ఎటువంటి భవన నిర్మాణ అనుమతులు మంజూరు చేయబడవు, మౌలిక వసతులు అనగా రోడ్లు, కరెంటు, నీరు, డ్రైనేజీ సదుపాయాలు కల్పించబడవు.

దీనిని గమనించవలసినదిగా విజ్ఞప్తి.

గమనిక: అనధికారముగా లే అవుట్ వేసి మరియు అమ్మకాలు చేయుచున్న స్థల యజమానుల లేదా డెవలపర్ల పైన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

ఉపాధ్యక్షులు,
చిత్తూరు పట్టణాభివృద్ధి సంస్థ.

నేడే ప్రజా చైతన్య జానపద కళా ఉత్సవాలు

విశాలాంధ్ర-తిరుపతి: ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తారీఖు ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలో ప్రజా చైతన్య జానపద కళా ఉత్సవాలు జరుగుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జె.నాగరాజు నేడొక ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ గ్రామీణ జానపద కళాకారుల జీవితాలు రోజురోజుకీ దుర్భరమవుతున్నాయని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ కళాకారులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని ఆవేదన చెందారు. గ్రామీణ కళలైన కోలాటం చెక్కభజన బృందావన భజన పండరి భజనలాంటి భక్తిరస కార్యక్రమాలు పల్లెల్లో జరుగుతుంటాయని ఈ కళాకారుల జీవితాలు చాలా అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని అన్నారు అందుకోసమే కళాకారులందరికి ప్రభుత్వ నుండి కళాకారుల గుర్తింపు కార్డులు పెన్షన్లు ఇంటి స్థలాలు ఇళ్ల నిర్మాణానికి అవసరమైనన్ని లోన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ భవన్లో జరిగే కార్యక్రమానికి విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి.హరినాధరెడ్డి, తెలుగు సినీ డైరెక్టర్ సోము సుందరం, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ రామానాయుడు, బీమాస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, మాజీ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మురళి తదితరులు పాల్గొంటున్నారని ఈ కళా ఉత్సవాల జయప్రదం చేయడానికి ప్రతి గ్రామం నుంచి కళాకారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

ఆన్లైన్‌లో వినాయక విగ్రహాల అనుమతులు తీసుకోండి

విశాలాంధ్ర - తడ: తడ మండలం లోని గ్రామాల్లో పుర వీధుల్లో వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించే వారు రాష్ట్ర ప్రభుత్వం సరి కొత్తగా ఆన్లైన్ వెబ్ సైట్ ను తీసుకు వచ్చారని ఈ వెబ్ సైట్ ద్వారా వినాయకచవితి ఉత్సవ నిర్వాహకులు సులభంగా అనుమతులు పొందవచ్చునీ, గతంలో వినాయక విగ్రహాల అనుమతుల కోసం అధికారుల చుట్టూ తిరిగేవారు అలా తిరగకుండా ప్రభుత్వ ఈ వెసులుబాటు కల్పించింది, కావున గణేష్ ఉత్సవాలు నిర్వహించే వారు ప్రభుత్వం తీసుకువచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ లింక్ ద్వారా వారి వివరాలను రిజిస్టర్ చేసుకొని వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవచ్చునని ఎస్ ఐ కొండపనాయుడు తెలియజేసారు. అలాగే ఈ లింక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులు పొందడం తో పాటు ఒక క్యూ ఆర్ కోడ్ వస్తుందనీ ఆ క్యూ ఆర్ కోడ్ ను ప్రతి వినాయక ఉత్సవ మండపాలకు ముందు తగిలించాల్సి ఉంటుందని ఆ క్యూ ఆర్ కోడ్ ద్వారా మీ వద్దకు వచ్చే అధికారులకు మీ అనుమతి వివరాలు తెలుస్తుందని ఎస్ ఐ తెలిపారు.

పులివర్తి నానిచే సామాజిక పెన్షన్‌ల పంపిణీ

విశాలాంధ్ర - పాకాల : చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని పాకాల మండలం పదిపట్లబయలు గ్రామ పంచాయతీలో శనివారం సా మాజిక పెన్షన్లను పంపిణీ చేశారు. సెప్టెంబర్ 1వ తేదీన ఇవ్వవలసిన ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ లను రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకరోజు ముందుగానే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. పది పట్ల బైలు గ్రామపంచాయతీకి విచ్చేసిన ఆయనకు స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం లబ్ధిదారులను చిరునవ్వుతో పలకరించి యోగక్షేమాలు విచారించి వారికి పెన్షన్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువుల కు ప్రభుత్వం ముందు రోజు ఆగస్టు 31న ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ 100 శాతం పూర్తి చేయడం జరుగుతుందని, ప్రజల కష్టాలు, సమస్యలు తెలిసినవారు కాబట్టే ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక్క రోజు ముందుగా పెన్షన్లను ఇవ్వడం జరిగిందని తెలిపారు. తాను కక్షపూరితమైన రాజకీయాలకు తావు లేకుండా చంద్రగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేస్తానని తెలిపారు. తమ గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు గ్రామస్తులు సమస్యలను వివరించగా పలు సమస్యలను అధికారులతో మాట్లాడి అక్కడికక్కడే పరిష్కరించారు. మరికొన్నింటికి నిధులు రావడం జరిగిందని వెంటనే పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పార్టీలకతీతంగా కలిసిమెలిసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పద్మజా రెడ్డి, ఎంపీడీవో ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శి మేనక, టిడిపి మండల కన్వీనర్ నాగరాజ నాయుడు, నాయకులు, వలపలదశరథ నాయుడు, ఫల్గుణ కుమార్, సావిత్రి, నరసింహులు దాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ

విశాలాంధ్ర-పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం కీలపూడి గ్రామంలో శనివారం ఉదయం 3 గంటల నుండి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ముందస్తు పెన్షన్ పంపిణీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వృద్ధాప్య, వితంతు, దివ్యాంగుల పెన్షన్లను రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు పద్మనాభం ఆధ్వర్యంలో ఎంపీడీవో రాధా రాణి, సచివాలయం సిబ్బందితో అందజే శారు. ప్రభుత్వం ముందస్తు పెన్షన్ ఇవ్వడం పట్ల లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు.

అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్‌లో వైద్య సేవలు ప్రారంభం

విశాలాంధ్ర-తిరుపతి: రెండు తెలుగు రాష్ట్రాల్లో 23 బ్రాంచీలు కలిగి ఉన్న అతిపెద్ద ఐ కేర్ నెట్వర్క్ అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్‌ను శనివారం తిరుపతిలో ప్రారంభించారు. అత్యాధునిక పరికరాలతో అందరికి అందుబాటులో నాణ్యమైన కంటి వైద్యం అందిస్తున్న అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ తిరుపతి బ్రాంచ్ నందు తెల్ల రేషన్ కార్డు కలిగిన వారికి ఎన్టీఆర్ వైద్యసేవలు మరియు ప్రభుత్వ ఉద్యోగులకు ఉచిత కంటి వైద్యం అందిస్తోంది. కావున ఈ సదవకాశాన్ని తిరుపతి మరియు తిరుపతి పరిసర ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలని తెలియజేస్తున్నామన్నారు. అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్, ఎయిర్ బైపాస్ రోడ్, ఆపోజిట్ రాస్ బిల్డింగ్, జయశంకర్ నగర్, తిరుపతి, సెల్: 8988886021 బ్రాంచ్‌ను శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ, సీపీఎం జిల్లా కార్యదర్శి మురళీ మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామానాయుడు, సంస్థ డైరెక్టర్ పార్థసారథి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అరుణ మరియు డాక్టర్లు మాధవి, విష్ణువర్ధన్, హరీష్ కుమార్, ప్రియాంక, సెంటర్ హెడ్ శివప్రసాద్ మరియు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడొద్దు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ కూడదని శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ డి.గోపి సూచించారు. తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు ఉత్తర్వుల మేరకు శ్రీకాళహస్తి డీయస్పీ నరసింహమూర్తి పర్యవేక్షణలో శ్రీకాళహస్తి పట్టణంలోని విక్రమ్ జూనియర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ డి.గోపి మాట్లాడుతూ... కొంతమంది యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ భవితను నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాలు వినియోగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఇక ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని గోపి కోరారు. మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తించకూడదన్నారు. అలా ఎవరైనా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

డిజిటల్ కెమెరా అందచేసిన కలెక్టర్

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ తిరుపతి కార్యాలయానికి కలెక్టర్ వెంకటేశ్వర్ జెడ్ 7-నికాన్ లేటెస్ట్ డిజిటల్ ఫోటో కెమెరాను అందించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్యకు కెమెరా అందజేసిన కలెక్టర్.. కార్యాలయ విధులకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు డీఐపీఆర్ఓ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమం జిల్లా రెవెన్యూ అధికారి పెంచల కిషోర్, సమాచార శాఖ సిబ్బంది మల్లికార్జున, రవీంద్ర, సురేష్ పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర- తిరుపతి సిటీ: గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్ హెచ్చరించారు. స్థానిక కలెక్టరేట్లో శనివారం ఉదయం డిస్ట్రిక్ట్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ చైర్మన్ హోదాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, పోలీస్ అధికారులు అదనపు తదితర కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి దుర్వినియోగం చేయరాదని, సదరు స్కానింగ్ పరీక్షల ద్వారా గర్భస్థ శిశువు ఎదుగుదల పరిశీలించుటకు మాత్రమే వినియోగించాలని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రీ నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ నియమాలు 1994, 1996 మేరకు ప్రీ-కాన్సెప్షన్, ప్రీ-నేటల్ డయాగ్నోస్టిక్ టెక్నిక్స్ చట్టం పక్కాగా అమలు కావాలని ఆదేశించారు. డీఎంహెచ్ఓ వివరిస్తూ డెకాయ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు. విన్స్ ఎన్జీఓ మాట్లాడుతూ ఆడ పిల్లలపై చిన్న చూపు పోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది అని గట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. సమావేశంలో కమిటీ కన్వీనర్ డీఎంహెచ్ఓ శ్రీహరి, అదనపు ఎస్పీ వెంకట్రావు, విన్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకురాలు మీరా, పోలీస్ మెడికల్ ఆఫీసర్ మాధురి పాల్గొన్నారు.

అక్రమ లేఅవుట్‌లో ప్లాట్ల రిజిస్ట్రేషన్ ఆపాలి: మున్సిపల్ కమిషనర్

విశాలాంధ్ర-పుంగనూరు: పట్టణంలో రియల్ ఎస్టేట్ వ్యాపారులు మున్సిపల్ అనుమతులు లేకుండా 17 అక్రమ లేఔట్ లు వేశారని వాటిలో ఎలాంటి క్రయవిక్రయాలు జరపరాదని మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రసాద్ రెడ్డి గత వారం ముందట హెచ్చరించడం జరిగింది. అయినప్పటికీ పట్టణంలోని కుమ్మర వీధి వినాయక గుడి వెనకాల ఉన్న 161 లో 1 సర్వేనంబర్ 161లో 5 సర్వే నెంబర్లో ఇది అక్రమ లేఔట్ అని తెలిసినప్పటికీ గత రెండు రోజులుగా ప్లాట్లు విక్రయిస్తూ రిజిస్టర్లు చేస్తున్నారని సమాచారం రావడంతో వెంటనే ఆపాలని కమిషనర్ హెచ్చరించడం జరిగింది ప్రజలు సైతం అప్రమత్తంగా ఉండి మోసపోకూడదని కోరుతూ నిర్మాణాలు చేపట్టడానికి ఎలాంటి అనుమతులు మున్సిపల్ నుండి ఇవ్వబడదని కమిషనర్ ప్రజలకు పిలుపునివ్వడం జరిగింది రియల్ ఎస్టేట్ వ్యాపారి మొండి వైఖరితో ముందుకు వెళితే మున్సిపల్ నిబంధనల మేరకు చర్యలు చేపడతామన్నారు రిజిస్టర్ శాఖ అధికారులు అక్రమ లేఔట్ల కు సంబంధించిన వివరాలను మీకు పంపడం జరుగుతుందని ఆ లేఅవుట్లలో ప్లాట్లు రిజిస్టర్ చేయరాదని కోరుతున్నామన్నారు.

సుధాకర్ సేవలు మరువలేనివి



విశాలాంధ్ర-తిరుపతి సిటీ: సమాచార శాఖలో రికార్డ్ అసిస్టెంట్‌గా పని చేసి పదవీ విరమణ చేసిన సుధాకర్ సేవలు మరువలేనివని, ఆయు రారోగ్యాలతో ఉండాలని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య సమాచార శాఖ అధికారులు పేర్కొన్నారు. శనివారం సుధాకర్ పదవీ విరమణ చేసిన సందర్భంగా కలెక్టరేట్‌లోని సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య పాల్గొని మాట్లాడుతూ సమాచార శాఖలో సుదీర్ఘంగా పనిచేసిన సుధాకర్ ముందు చూపుతో అధికారి అప్పజెప్పిన పనులను సమర్థవంతంగా నిర్వహించారని తెలిపారు. కార్యక్రమంలో సమాచార శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్లు చంగల్ రెడ్డి, జయలక్ష్మి, జిల్లా సమాచార అధికారులు పురుషోత్తం, వెంకటరమణ, డివిజనల్ పీఆర్ఓ ఈశ్వరమ్మ, ఏపీఆర్ఓ గోపి, రిటైర్డ్ ఏవీఎస్ సుబ్రహ్మణ్యం కుమార్, మీడియా మిత్రులు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన సమాచార శాఖ అధికారులు పాల్గొన్నారు.

శ్రీవారి భక్తులకు నేటి నుండి అందుబాటులోకి రానున్న స్వామి పుష్కరిణి

విశాలాంధ్ర-తిరుమల కల్చరల్ : శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఒక నెల ముందుగా నిర్వహించే స్వామివారి పుష్కరిణి మరమత్తు పనులు పూర్తయి కొత్త హంగులతో తీర్చిదిద్దబడిన స్వామి పుష్కరిణిలోనికి ఆదివారం నుండి శ్రీవారి భక్తులను టీటీడీ అనుమతించనుంది. కాగా ఈ మరమత్తు పనులు టీటీడీ ఆగష్టు 1వ తేదిన ప్రారంభించిన విషయం విదితమే. ఇందులో భాగంగా స్వామి పుష్కరిణిలోని పాత నీటిని తొలగించి, నీటి అడుగ భాగంలో పేరుకున్న ఇసుకను, పాచిని తొలగించడానికి వాటర్‌వర్క్స్ విభాగంవారు దాదాపు 100 మంది కార్మికులు రేయింబవళ్లు కష్టపడి స్వామి పుష్కరిణి శుద్ధి కార్యమాన్ని పూర్తి చేశారు. అంతేకాకుండా స్వామి పుష్కరిణి మెట్లకు బంగారు రంగులు (పెయింటింగ్) అద్దకంతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. దాదాపు కోటి లీటర్ల నీటితో స్వామి పుష్కరిణి నింపి మరమత్తు పనులు పూర్తిచేశారు. అయితే గత నెల స్వామి పుష్కరిణి మరమత్తుల నేపథ్యంలో ప్రతిరోజూ నిర్వహించే పష్కరిణి హారతిని టీటీడీ నిలిపివేసింది. అదే విధంగా భక్తులను కూడా ఒక నెల రోజులపాటు స్వామి పుష్కరిణిలోనికి అనుమతించలేదు. సెప్టెంబర్ 1వ తేది నుండి భక్తులను కూడా పుష్కరిణిలోనికి అనుమతించనున్నారు.

ఆన్లైన్ ద్వారా వినాయక ఉత్సవాలకు అనుమతులు పొందాలి

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: సూళ్లూరు పేట పట్టణం మరియు మండలం లోని గ్రామాల్లో, వీధుల్లో వినాయకచవితి ఉత్సవాలను నిర్వహించే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం సరి కొత్త ఆన్లైన్ వెబ్ సైట్‌ను తీసుకు వచ్చింది. ఈ వెబ్ సైట్ ద్వారా వినాయకచవితి ఉత్సవ నిర్వాహ కులు సులభంగా అనుమతులు పొందవచ్చు, అనుమతుల కోసం అధికారుల చుట్టూ తిరగకుండా ప్రభుత్వ ఈ వెసులుబాటు కల్పించింది, గణేష్ ఉత్సవాలు నిర్వహించే వారి ఇక పై https://www.ganeshutsav.net/ ఈ లింక్ ద్వారా వారి వివరాలను రిజిస్టర్ చేసుకొని వినాయక చవితి ఉత్సవాలను జరుపుకోవచ్చునని బ్రహ్మ నాయుడు తెలియజేసారు. అలాగే ఈ లింక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖల అనుమతులు పొందడంతో పాటు మీకు అనుమతి పొందగానే ఒక కోడ్ వస్తుంది ఆ కోడను ప్రతి వినాయక ఉత్సవ మండపాలకు ముంది తగిలించాల్సి ఉంటుంది. దీని ద్వారా మీ వద్దకు వచ్చే అధికారులకు మీ అనుమతి వివరాలు తెలుస్తుందని తెలియజేసారు.

ఉపాధ్యాయులకు ఆటల పోటీలు ప్రారంభం

విశాలాంధ్ర-కార్వేటినగరం: మండలంలోని ఉపాధ్యాయులకు సెప్టెంబర్ ఐదున ఉపాధ్యాయుల దినోత్సవం నకు మండల విద్యాశాఖ అధికారులు ఎం విజయకుమార్ మనోజ్ కుమారులు ఆటలు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఆడటం వల్ల ఆరోగ్యంగా ఉల్లాసంగా ఉంటారన్నారు. ఆటల్లో గెలుపొందిన ఉపాధ్యాయు లకు బహుమతులు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, చంద్రశేఖర్, హేమచంద్ర రెడ్డి, గోవిందయ్య, వెంకటేష్,శ్రీనివాసులు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ లపై వివక్షతను చూపకండి

విశాలాంధ్ర-రామచంద్రాపురం: ఎస్సీ ఎస్టీ లపై వివక్షతను చూపకండని వారిపై అగత్యాలు చేయకుండా వారిని ప్రేమతో చేరదీసి ఆదరించాలని తాసిల్దార్ వెంకటరమణ అన్నారు శనివారం వడ్డి కాలువ లో పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరిజన గిరిజన ప్రజలపై వివక్షత లేకుండా ప్రేమతో చేరదీసి ఆదరించాలని, వారిపై అగత్యాలకు పాల్పడే వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఎస్సై రామాంజనేయులు, ఎలక్ట్రికల్ ఏఈ రామ్మూర్తి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కృష్ణమ్మ, వీఆర్ఓ చిరంజీవి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సార్వత్రిక విద్యతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు

విశాలాంధ్ర-తిరుపతి సిటీ: సార్వత్రిక విద్యతో ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవచ్చని తిరుపతి జిల్లా విద్యాశాఖ అధికారి శేఖర్ అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్లస్ తిరుచానూరులో తిరుపతి జిల్లా ఓపెన్ స్కూల్స్ అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలతో అడ్మిషన్ల ప్రక్రియపై శనివారం ఒక రోజు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ దరఖాస్తులు ఆన్ లైన్ చేసే సందర్భంలో తరచుగా చోటు చేసుకుంటున్న తప్పిదాలను గురించి వివరించారు. దరఖాస్తుతో పాటుగా జత చేయవలసిన ధ్రువ పత్రాలను జాగ్రత్తగా పరిశీలించాలని తెలిపారు. తల్లిదండ్రుల పేర్లు, పుట్టిన తేదీ, కులం, మీడియం, సబ్ జెక్టుల ఎంపిక వంటి విషయాలు జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ముందుగా అభ్యర్థి అక్షరాస్యతను పరిశీలించాలని సూచించారు. ఆయా ప్రాంతాల్లో ఉండే విద్యాశాఖాధికారులు, సచివాలయ సిబ్బంది, మహిళా సంఘాలు, ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు, ఆటో డ్రైవర్లను కలిసి ఓపెన్ స్కూల్ ఉపయోగాలను వివరించాలన్నారు. ఓపెన్ స్కూల్ కూడా రెగ్యులర్ విద్యతో సమానమని తెలియజేయాలని చెప్పారు. అడ్మిషన్లను వేగవంతం చేయాలని తెలియజేశారు. గత సంవత్సరం కంటే ఈ ఏడాది ఎక్కువ అడ్మిషన్లు చేయటానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. పుస్తకాలు, ధ్రువ పత్రాలు పోస్టు ద్వారా పంపడం వలన ఎదుర్కొంటున్న సమస్యలను డీఈఓ దృష్టికి అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలు తీసుకుని వచ్చారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభుత్వ పరీక్షల సహాయ సంచాలకులు, జిల్లా సమన్వయకర్త గురుస్వామి రెడ్డి, జిల్లాలోని ఓపెన్ స్కూల్స్ అధ్యయన కేంద్రాల సమన్వయ కర్తలు పాల్గొన్నారు.

కళ్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో శని త్రయోదశి పూజలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు శ్రీకళ్యాణ వీరభద్ర స్వామి ఆలయంలో శని త్రయోదశి పూజలు ఘనంగా నిర్వహించారు.శనివారం శని త్రయోదశిని పురస్కరించుకుని ఆలయంలో నందీశ్వరునికి విశేష అభిషేకాలు, పూజలు జరిగింది. ఆలయ ధర్మకర్త రవికుమార్ ఆధ్వర్యంలో పూజారి మల్లికార్జున్ త్రయోదశి పూజా క్రతువులను పూర్తి చేశారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన పూజ ఆరున్నర గంటల వరకు కొనసాగింది.తొలత నందీశ్వరునికి పంచామృతాలు, కొబ్బరినీళ్లు, పాలు, తేనె, గంధం వంటి పూజా ద్రవ్యములతో అభిషేకం నిర్వహించారు.తదనంతరం వివిధ పుష్పాలతో నందీశ్వరుని అలంకరించి భక్తుల ఓంకార శివనామస్మరణలతో మార్మోగుతుండగా పూజారి మల్లికార్జున్ బృందం మహా హారతి ఇచ్చారు. శని త్రయోదశి పూజలో పట్టణంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సోమశేఖర్ దంపతులు ఇతర భక్తులు పాల్గొన్నారు.

పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే విజయ్ శ్రీ

విశాలాంధ్ర-ఓజిలి: మండలంలోని మనవాలి గ్రామంలో శనివారం సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే విజయశ్రీ చేతుల మీదగా వృద్ధులకు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ ఆదివారం ఒకటో తేదీ సెలవ దినం కావడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మీ యొక్క అవసరాలు గమనించి ఒకరోజు ముందుగానే ఆగస్టు 31వ తేదీన పింఛన్లు ఇవ్వడం జరిగిందన్నారు. మాజీ ఎంపీ నెలవల సుబ్రమణ్యం మాట్లాడుతూ మనవాలి చెరువు మరమ్మతులకు 70 లక్షలు మంజూరు చేయడం జరిగింది అన్నారు, సిమెంట్ రోడ్డుకు పది లక్ష రూపాయలు, త్రాగునీటి పైపులైనుకు 8 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. త్వరలోనే అర్హులైన వారికి ఇంటి పట్టాలు ఇస్తామన్నారు. పేద ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అని ఆయన పేర్కొన్నారు. ఇటీవల టిడిపి నాయకులు ముసులూరు కమలాకర్ నాన్న చనిపోవడంతో కమలాకర్ ను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో విజయ్ భాస్కర్ రెడ్డి, మండల అధ్యక్షులు విజయ్ కుమార్ నాయుడు, కనుమూరు గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, ప్రధాన కార్యదర్శి, దాసరి నిరంజన్, ఎస్సీ సెల్ నాయకులు ముసులూరు శ్రీనివాసులు, నల్ల మేకల కమలాకర్ బాబు, ఉదయ్, వంకాయల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

ఫియోనా రిఫైన్డ్ అయిల్ ను మార్కెట్‌లో విడుదల చేసిన లావణ్య త్రిపాఠి

విశాలాంధ్ర-తిరుపతి: ఎడిబుల్ ఆయిల్స్ మార్కెట్లో అగ్రగామిగా ఉన్న బంగే ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (బంగే ఇండియా), ఫియోనా రిఫైన్డ్ సన్ ఫ్లవర్ ఆయిల్ బ్రాండ్, ఫియోనానను సినీ నటీ లావణ్యా త్రిపాఠి ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా లావణ్య త్రిపాఠీ మాట్లాడుతూ "ఫియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ ఆయిల్ లాంచ్ లో భాగమైనందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. నాకు, వంట అనేది నా కుటుంబానికి ఆరోగ్యకరమైన, రుచికరమైన ఆహారం అందించడం.ఆంధ్రప్రదేశ్ లోని ప్రతి ఇంట్లో పియోనా ప్రధాన ఎంపికగా మారుతుందని నేను విశ్వసిస్తున్నన్నారన్నారు. ఫియోనా రిఫైన్డ్ అయిలను ఆంధ్రప్రదేశ్ కు తీసుకురావడం పట్ల తన హర్షం వ్యక్తం చేస్తూ, మిస్టర్ వినయ్ శ్రీవాస్తవ- వైస్ ప్రెసిడెంట్ బీజినెస్ హెడ్, బిబిసి, మాట్లాడుతూ. "బంగి ఇండియాలో, "శిష్టత భద్రతకు ప్రాధాన్యతనిస్తూ అత్యుత్తమ నాణ్యత ఉత్పత్తులను అందించాలనే మా నిబద్ధత దృఢంగా ఉందన్నారు. "ఆంధ్రప్రదేశ్ తెలంగాణాలు సన్ ఫ్లవర్ అయిలేకు కిందు పెద్ద మార్కెట్లు అయినపదుని వినియోగదారుల డిమాండ్ లలో స్థిరమైన పెరుగుదలను చూస్తున్నాయన్నారు. ఈ రెండు ముఖ్యమైన మార్కెట్లలో పియోనాను విస్తరించాలనే మా నిర్ణయం వెనుక ఇది ప్రధాన కారణమన్నారు. పియోనా రిఫైన్డ్ సన్ఫ్లవర్ అయిల్ యొక్క ఏ కిష్టమైన ప్రయోజనాలను ఆంధ్రప్రదేశ్ అందించడం మాకు చాలా సంతోషంగా ఉందనీ, పెరుగుతున్న ఈ మార్కెట్లో దీనికి నుంచి ఆదరణ లభిస్తుందని విశ్వసిస్తున్నామని వివరించారు.

రమేష్‌కు ఆర్‌టీఐ నేతల సన్మానం

విశాలాంధ్ర - గంగాధరనెల్లూరు: ఆంధ్రప్రదేశ్ యూని యన్ వర్కింగ్ జర్నలిస్ట్ ఎన్నికల్లో కార్యవర్గ సభ్యుడిగా గంగాధరనెల్లూరు గ్రామానికి చెందిన మండల ఆంధ్రజ్యోతి విలేకరిగా పనిచేస్తున్న కలవ కుంట రమేష్ నాలుగు రోజుల క్రితం ఏకగ్రీవంగా ఎంపికైన సమాచారం తెలిసిందే. ఆ కార్యక్రమం పురస్కరించుకుని ఈ గంగాధరనెల్లూరు గ్రామానికి చెందిన ఆంధ్రజ్యోతి సీనియర్ విలేకరి కలవకుంట రమేష్ కు శనివారం ఆర్‌టీఐ ఆఫీస్ లో పలువురు ఆ యూనియన్ నేతలు శాలువతో ఘనంగా సన్మా నం చేసి, తర్వాత ఆ యూనియన్ నేత రమేష్ కు పలువురు నేతలు స్వీట్‌లు తినిపించి ప్రత్యేక అభినం దనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఆర్టీఐ అధ్యక్షుడు బండి పట్టాభిరెడ్డి, జాతీయ ఆర్‌టీఐ వర్కింగ్ కమిటీ అధ్యక్షుడు డి.కె.కుమార్, రాష్ట్ర ఆర్టీఐ కార్యదర్శి గిరిబాబు, రాష్ట్ర ఆర్టీఐ డైరక్టర్ పుష్పరాజ్, రాష్ట్ర ఆర్టీఐ యూత్ అధ్యక్షుడు రామ రాజ్, మీడియా కోఆర్డినేటర్ రాజేష్ పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో క్లీన్ ఆంధ్ర-గ్రీన్ ఆంధ్ర

విశాలాంధ్ర-బాలాయపల్లి: మండల కేంద్రం లోని బాలాయపల్లి జడ్పీ హైస్కూల్ లో జనసేన మండల అధ్యక్షులు పగడాల వెంకటరమణ ఆధ్వర్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలలో భాగంగా క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిం చారు. అనంతరం బస్టాండ్ సెంటర్ లో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లోఎంపీడీఓ వినీల్ కుమార్,జనసేన పార్టీ సీనియర్ నాయకులు తోట కృష్ణయ్య, వెంకటగిరి టౌన్ అధ్యక్షులు రామారావు అనిల్, జిల్లా కార్యదర్శి అరవ రాజేష్, రాధమ్మ, రాపూర్ మండల నాయకులు రాజేష్ కస్తూరి, నివాస్ బాలాయపల్లి మండల నాయకులు వేమూరి వెంకటేష్, గురునాథం, చిన్న రాయుడు, ఉప్పు శేఖర్, పోలేపల్లి శ్రీను, రామచంద్ర, సుమన్, గోపాల్, గురుస్వామి, రేవంత్, చంద్ర, చందు, రూపేష్, వినోద్, భాను, సాయి, అజంతా, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి, కిషోర్ రెడ్డిల అవినీతిపై విచారణ చేపట్టండి

విశాలాంధ్ర-ఏర్పేడు, శ్రీకాళహస్తి: 2019 నుండి 24 వరకు అధికారంలో ఉన్న శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి ఆయన సోదరుడు కిషోర్ రెడ్డి లపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వారి అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి రెడ్డివారి గురవారెడ్డి డిమాండ్ చేశారు. ఏర్పేడు మండల కేంద్రంలో శనివారం స్థానిక టిడిపి నేతలతో కలిసి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గురవారెడ్డి మాట్లాడుతూ కథ ఐదేళ్ల వైసిపి పాలనలో అప్పటి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి అండదండలతో మండల ఇన్చార్జిగా అప్పట్లో పనిచేసినటువంటి కిషోర్ రెడ్డి నేతృత్వంలో అనేక భూకబ్జాలు దాడులు అక్రమ కేసులు పెట్టడం జరిగిందని గుర్తు చేశారు. అందుకు నిదర్శనమే నేడు ఆంధ్రజ్యోతి దినపత్రికలో వైసిపి నేత కనుసనల్లో భూమి పేరు మార్పు వచ్చిన కథనం . సదాశివపురం గ్రామానికి చెందిన సుబ్బరాజు కుమారుడు సురేంద్ర రాజు అనే రైతు ను భయాందోళనకు గురిచేసి గత ప్రభుత్వంలో కిషోర్ రెడ్డి అండదండలతో ఆయన సోదరుడైన చంద్రశేఖర్ రాజు ఆన్లైన్లో ఆయన పేరిట ఉన్న భూములను మార్పు చేసుకోవడం జరిగిందన్నారు. దీనిపై ముందుకు వచ్చి వైసిపి నేతలు గత ప్రభుత్వంలో చేపట్టిన అరాచక అటవెక్క పాలనపై వీడియో విడుదల చేసిన సురేందర్ రాజును ముందుగా అభినందిస్తున్నామని చెప్పారు. వెంటనే నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఏర్పేడు సిఐ జై చంద్ర ఈ సమస్యను సుమోటోగా స్వీకరించి ఆన్లైన్లో కబ్జా చేసిన వ్యక్తుల పైన అందుకు సహకరించిన అధికారుల పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా గత పాలనలో భూ ఆక్రమణలకు కబ్జాలకు అన్నదమ్ముల మధ్య భూ తగాదాలకు కారణమైనటువంటి అప్పటి శాసనసభ్యులు డీప్ మధుసూదన్ రెడ్డి పై ఏర్పేడు మండల వైసీపీ ఇన్చార్జిగా పనిచేసిన కిషోర్ రెడ్డి పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు... ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గాలి కృష్ణవేణి టిడిపి సీనియర్ నేతలు నాగేశ్వరరావు, గుణ యాదవ్, మునయ్య ,రమణ, బాలాజీ యాదవ్ ,సదా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద బాలశిక్ష పుస్తకాల ఆవిష్కరణ

విశాలాంధ్ర-పలమనేరు : తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్వర్యంలో ఈశ్వర ప్రసాద్ ముద్రించిన పెద్దబాలశిక్ష పుస్తకాలను జిల్లా విద్యా శాధికారి దేవరాజు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డి.ఇ.ఓ మాట్లాడుతూ... ఈ పుస్తకాలు పాఠశాల స్థాయి పిల్లలకు విజ్ఞాన సర్వస్వంలా ఉపయోగపడుతాయన్నారు. మూఖ్యంగా తెలుగు భాషాభివృద్ధికి తోడ్పడుతాయన్నారు. పుస్తకాలు ముద్రించిన కొలమాసనపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వర ప్రసాద్ దంపతులను, అలాగే తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షులు పి. తులసినాథం నాయుడును డి.ఇ.ఓ అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖాధికారులు బాల సుందరం, ప్రసాద్, ఎ.ఎ. ఎం.ఓ. జయప్రకాష్ నాయుడు, త్యాగరాజు రెడ్డి, తులసిబాబు, శ్రీపురం శీతారామయ్య తదితరలు పాల్గొన్నారు.

ఉద్యోగికి విధులే జ్ఞాపకాలుగా మిగులుతాయి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: ఉద్యోగిగా తన బాధ్యతలను నిర్వహించిన కాలంలోనే అవి తీయటి జ్ఞాపకాలుగా మారి వారికి ఎంతగానో గుర్తు చేస్తాయని వరదయ్యపాలెం తహశీల్దార్ రాజశేఖర్ అన్నారు. ఆ కాలంలో ఉద్యోగి తాను నిర్వహించిన విధులే పదేపదే తీయటి జ్ఞాపకాలుగా ఉంటాయన్నారు. శనివారం వరదయ్యపాలెం ఆర్ఐ వేణుగోపాల్ పదవీ విరమణ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఆయనకుకు అభినందన సభను నిర్వహించారు.ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన తహశీల్దార్ ఉదయభారతి మాట్లాడుతూ ఆర్ ఐ వేణుగోపాల్ ప్రతీ విషయాన్ని ఎంతో శ్రద్ధగా ఓపిగ్గా విని తన బాధ్యతలను సకాలంలో నిర్వహించేవారన్నారు. కార్యాలయంలో అందరితోటి కలిసిపోయి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును తెచ్చుకున్నారన్నారు. తనకు అప్పగించిన పనిని సకాలంలో పూర్తిచేసే వారన్నారు. ఆర్ఐ వేణుగోపాల్ విధులు నిర్వహించిన బాధ్యత పట్ల ఆయన పనితనాన్ని గుర్తు చేసుకుంటామని పూర్వ తహశీల్దార్ గౌరీశంకర్ రావు పేర్కొన్నారు. ఆయన శేష జీవితం ఎంతో ఆనందంగా కుటుంబ సభ్యులతో గడవాలని ఎంపీడీఓ ప్రసాద్ ఆకాంక్షించారు. విశ్రాంత తహశీల్దార్ యుగంధర్ మాట్లాడుతూ వేణు గోపాల్ తొలినాళ్ల నుంచి ఎంతో క్రమశిక్షణ కలిగి అందరితో కలిసి పోయే వారన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఈఈ గంగుల శెట్టి, సీనియర్ అసిస్టెంట్ మురళీ, ఈఓపిఆర్డి చిరంజీవి, విఆర్వోలు రవిరెడ్డి, మధుసూదన్, చలపతి, హనీఫ్, నాగేంద్ర, సుగుణ,మాదవి, సుజిత, ఆదిలక్ష్మి, మోహన్, గతంలో వివిధ ప్రాంతాల్లో పనిచేసిన చోట నుండి రెవిన్యూ ఉద్యోగులు, రెవిన్యూ సర్వేయర్లు, విఆర్ఏ ఉద్యోగులు, సీసీఆర్ రాష్ట్ర సభ్యులు శిరీష్ బాబు, స్థానిక నాయకులు హరిబాబు రెడ్డి,కే వెంకటయ్య (చిన్న),కరుణాకర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

నేడే ప్రజా చైతన్య జానపద కళా ఉత్సవాలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి తిరుపతి జిల్లా సమితి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తారీఖు ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలో ప్రజా చైతన్య జానపద కళా ఉత్సవాలు జరుగుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి జె నాగరాజు శనివారం ప్రకటన లో తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య మాట్లాడుతూ గ్రామీణ జానపద కళాకారుల జీవితాలు రోజురోజుకీ దుర్భరమవుతున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణ కళాకారులను ఆదుకోవడంలో పూర్తిగా వైఫల్యం చెందుతున్నారని ఆవేదన చెందారు. గ్రామీణ కళలైన కోలాటం చెక్కభజన బృందావన భజన పండరి భజనలాంటి భక్తిరస కార్యక్రమాలు పల్లెల్లో జరుగుతుంటాయని, ఈ కళాకారుల జీవితాలు చాలా అద్వాన పరిస్థితిలో ఉన్నాయని అన్నారు. అందుకోసమే కళాకారులందరికి ప్రభుత్వ నుండి కళాకారుల గుర్తింపు కార్డులు పెన్షన్లు ఇంటి స్థలాలు ఇళ్ల నిర్మాణానికి అవసరమైనన్ని లోన్లు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ భవన్లో జరిగే కార్యక్రమానికి విశాలాంధ్ర జనరల్ మేనేజర్ పి.హరినాధరెడ్డి, తెలుగు సినీ డైరెక్టర్ సోము సుందరం, రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.రామానాయుడు, బీమాస్ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్, ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య, మాజీ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మురళి తదితరులు పాల్గొంటున్నారని, ఈ కళా ఉత్సవాల జయప్రదం చేయడానికి ప్రతి గ్రామం నుంచి కళాకారులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు.

గత ప్రభుత్వ అవినీతి మచ్చను చెరిపేయండి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పంచాయతీల పాలనలో గత వైసీపీ ప్రభుత్వ అవినీతి మచ్చను చెరిపేయాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ ఛాంబర్ సెక్రటరీ పామంజి సుబ్రహ్మణ్యం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కోరారు. శక్రవారం ఆయన సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి రూ. 2,600 కోట్లు మంజూరు చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. గత వైసీపీ పాలనలో కేంద్రం ఇచ్చిన రూ. 7,600 కోట్ల నిధులను పక్కదారి పట్టించి దుర్వినియోగం చేశారని సుబ్రహ్మణ్యం అన్నారు. ఆ తాలూకా అవినీతి మచ్చ కూటమి ప్రభుత్వంపై పడకుండా పాలన సాగించడం శుభ పరిణామం అన్నారు.

నూతన ఎస్ఐ బాధ్యతలు స్వీకరణ

విశాలాంధ్ర-బాలాయపల్లి: బాలాయపల్లి పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా కామినేని. గోపి శనివారం బాధ్యతలు స్వీకరించారు. బాలాయ పల్లిలో పనిచేస్తున్న మహబూబ్ సుభాని బదిలీ పై పల్నాడుకి వెళ్లడంతో నాయుడుపేటలో పని చేస్తున్న గోపి బదిలీపై ఇక్కడకి వచ్చారు.

ఘనంగా నేషనల్ స్పోర్ట్స్ డే

విశాలాంధ్ర-తిరుపతి: తిరుమల తిరుపతి దేవ స్థానములు, తిరుపతి, యస్. జి.యస్. ఆర్ట్ కళాశాల నందు వ్యాయామ విభాగము వారి ఆ ధ్వర్యంలో నేషనల్ స్పోర్ట్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహిం చారు. యస్. జి.యస్. అర్ట్ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి గ్యాప్లింగ్ వ్రెస్టింగ్ ఛాంపియన్‌షిప్ 2024 నందు పొల్గొని బంగారు పతకాలు, వెండి పతకాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. బి.సత్యనారాయణ తెలిపారు. 53కేజీల విభాగం నందు బిఏ 3వ సంవత్సరం చదువుతున్న ఎన్.హిందు, జిఐ స్టైల్ నందు బంగారు పతకం, నోజిఐ స్టైల్ నందు వెండి పతకం, 56 కేజీల విభాగం నందు బిఎస్‌సి మొదటి సంవత్సర విద్యార్థిని ఎం.సంజన జిఐ స్టైల్ నందు బంగారు పతకం, 58 కేజీల విభాగం నందు బి.కాం రెండవ సంవత్సర విద్యార్థి ఎస్.మాఖా బాషా, సిఐ స్టైల్ నందు బంగారు పతకం, నో జిఐ స్టైల్ నందు బంగారు పతకములను గెలుపొందినట్లు తెలిపారు. ఈ ముగ్గురు విద్యార్థులు అక్టోబరు నెలలో జరుగబోయే జాతీయ స్థాయి పోటీలకు అర్హత పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్. బి.సత్యనారాయణ, ఫిజికల్ డైరక్టర్ బి.కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ పి.శివకుమార్, బి. సులోచనారాణి, అధ్యాపకులు, క్రీడాకారులు, ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు హిందూ, బాబా భాష, సంజన పాల్గొన్నారు.

సమ్యను పరిష్కరించాలని వినతి

విశాలాంధ్ర-వరదయ్యపాలెం: తిరుపతి జిల్లా వరదయ్య పాలెం మండలం బత్తలవల్లం గ్రామం భూ వివాద సమస్య గురించి తెలిసిన విషయమే గ్రామస్తులు కలిసి సత్తివేడు నియోజకవర్గం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ని కలిసి వినతి పత్రం అందించి సమస్యను గురించి వివరించడం జరిగింది. ఈ భూమిని మా తాత ముత్తాతలు నుంచి మా గ్రామ స్వాధీనంలో ఉన్నటువంటి ఈ భూమి మీద అటవీశాఖ అధికారులు ఆక్రమించడం సరికాదని ఈ భూమి మీద మా గ్రామస్తులు ఆధారపడి జీవిస్తున్నారని ఈ భూమిని మేము కాపాడుకుంటూ వస్తున్నామని వివరించారు. ఎమ్మెల్యే స్పందించి ఈ భూ వివాద సమస్య గురించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ఈ సమస్యను పరిష్కరణ చేసే విధంగా అన్ని విధాల ప్రయత్నిస్తానని త్వరలో గ్రామ ప్రజలను కలిసి గ్రామ ప్రజలకు న్యాయం చేకూరుస్తానని చెప్పడం జరిగింది.

పెన్షన్లు పంపిణీ చేసిన శ్రీధర్ యాదవ్

విశాలాంధ్ర-గంగాధర నెల్లూరు: మండలం లోని నెల్లేపల్లి పంచాయతీ పరిధిలో శనివారం జిల్లా సాధికారిక సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల గురించి ఆలోచించడంలో చంద్రబాబు నాయుడు ఎప్పుడు ముందుంటారని అందుకు సాక్ష్యం పేద ప్రజలు ఎక్కడ ఇబ్బంది పడతారో అని ఒక్కరోజు ముందే పెన్షన్లు పంపిణీ చేయడం పేద ప్రజల గురించి ఆలోచించడం ఆయనకే సాధ్యమని ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు అందించడంతో పెన్షన్ దారుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయని అన్నారు అదేవిధంగా ఈ రాష్ట్రం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతుందని పేద ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాన్ని నిలబెట్టుకుని ముందుకు వెళ్తున్నారని ప్రజలు కూడా ఆయన పరిపాలనలో ఎంతో ఆనందంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

అనుపల్లిలో ఎన్టీఆర్ భరోసా పించన్ల పంపిణీ

విశాలాంధ్ర-రామచంద్రాపురం: మండలంలోని పంచాయితీల్లో సచివాలయం సిబ్బంది తోపాటు ప్రజా ప్రతినిధులు ఉదయం ఇంటింటికీ వెళ్ళి పించన్లు పంపిణీ చేశారు అదే విధంగా, అనుపల్లి గ్రామంలో ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పించన్లను శనివారం మాజీ ఎంపీపీ డి బిందు మాధవి, పంచాయతీ కార్యదర్శి భువన లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. ఒక్కరోజు ముందుగానే సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ భరోసా పించన్లు పంపిణీ చేయడం పట్ల లబ్ధిదారులు హర్ష వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బండి విజయ్ కుమార్ రెడ్డి, కామసాని మోహన్ రెడ్డి, ఆకా దేవరాజులు, శెట్టి మురళి, బొడ్డు అల్లెయ్య, బి.సురేష్ రాయలు తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకం



విశాలాంధ్ర-కుప్పం: కుప్పం నర్సింగ్ కళాశాలలో బి.ఎస్ సి నర్సింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఘనంగా గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఆర్ ఆర్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ డీన్ డాక్టర్ కె.రాము బిఎస్‌సి నర్సింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బంది అందించే సేవలు అత్యంత అమూల్యమైనవి అన్నారు. రోగుల ప్రాణాలు నిలబెట్టేందుకు వారు చేసే కృషి వెల కట్టలేమన్నారు. కళాశాల వైస్ చైర్మన్ సునీల్ రాజ్ మాట్లాడుతూ నర్సింగ్ సిబ్బంది వృత్తి పట్ల అంకిత భావంతో పని చేయాలని బిఎస్‌సి నర్సింగ్ పూర్తి చేసుకున్న విద్యార్థినులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సునీల్ రాజ్, సిఈఓ సాగర్ రాజ్, ప్రిన్సిపాల్ విమల, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

వీధి వ్యాపారులపై జనసేన, టిడిపి నాయకుల

రౌడీయిజం మానుకోవాలి

- సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి మురళి

విశాలాంధ్ర - తిరుపతి : బైరాగిపట్టెడ బాబు జగజీవన్‌రావు పార్కు ఎదుట రాత్రికి రాత్రి బంకులు తీసుకొచ్చిపెట్టి వీరి వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేస్తున్న టిడిపి జనసేన రౌడీలను అరెస్టు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పి. మురళి డిమాండ్ చేశారు. శనివారం సాయంత్రం నాలుగు గంటలకు బాబు జగజ్జీవన్ రావు పార్క్ ఎదుట రోడ్డుపై బైఠాయించి ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత 10,15 ఏళ్లుగా అక్కడే స్థానికంగా తోపుడుబండ్లపై వ్యాపారం చేస్తున్న వీధి వ్యాపారులను భయభ్రాంతులకు గురి చేస్తూ వారిపై దాడిలు చేస్తూ టిడిపి జనసేన నాయకులు నూతనంగా కొత్తవారికి అంగళ్లు పెట్టించడం. వారి నుండి అధిక మొత్తాలను వసూలు చేయడం అలవాటైందని ఇటువంటి వారిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేశవాయన గుంటలో ఉంటున్న మనీ 30 మంది వీధి రౌడీలను తీసుకువచ్చి భయభ్రాంతులకు గురిచేసి అంగళ్లను నూతనంగా పెట్టించడం జరిగింది. అడిగిన వారిపై దాడులు చేస్తామని బెదిరిస్తున్నాడని తెలియజేశారు. ఇటువంటి వారిపై స్థానిక ఎమ్మెల్యే పోలీసు వారు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రాజకీయ పార్టీలన్నిటిని కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. అదేవిధంగా ఎవరైతే నిజమైన వీధి వ్యాపారులు ఉన్నారో వారందరినీ గుర్తించి వారికి కావాల్సిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని కూడా డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి ఎన్.డి.రవి, సిపిఐ నగర కార్యదర్శి జిల్లా విశ్వనాథ్ , వీధి వ్యాపారుల సంఘం నాయకులు సిహెచ్ శివకుమార్ ఎం.శ్రీనివాసులు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, ఆటో యూనియన్ నాయకులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికులపై వేధింపులు తగదు

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్.నాగరాజు

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లా వ్యాప్తంగా గత 15 ,20 సంవత్సరాలుగా ప్రభుత్వానికి సంబంధించిన వివిధ రంగాల శాఖల్లో పనిచేస్తున్న అంగన్వాడీ ,ఆశ, మిడ్ డే మీల్స్ ,ఫీల్డ్ అసిస్టెంట్ ,ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఆయమ్మలు, గ్రామాల్లో పారిశుద్ధ్యం నిర్వహిస్తున్న గ్రీన్ అంబాసిడర్లు సిబ్బందిని జిల్లాలోని కొన్ని నియోజకవర్గాల్లో కొంతమంది రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధులపై ఒత్తిడి తెచ్చి తప్పుడు సమాచారం ఇచ్చి గత 15, 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న సిబ్బందిని తొలగించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రభుత్వం విరమించుకోవాలని లేనిపక్షంలో జిల్లాలోని ఏఐటియుసి అనుబంధ సంఘాలను సమీకరించి పోరాటం చేయవలసి వస్తుందని సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

దోమల నివారణకు

డ్రోన్లతో మందులు పిచికారి చేస్తున్నాం: కమిషనర్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి నగరంలో దోమల వృద్ధిని నియంత్రించడానికి, నీటి కుంటల్లో దోమ లార్వాలను నాశనం చేయడానికి డ్రోన్లతో మందును పిచికారి చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మౌర్య తెలిపారు. నగరపాలక సంస్థ పరిధిలోని వినాయక సాగర్ వద్ద శనివారం డ్రోన్లతో మందును పిచికారి కార్యక్రమాన్ని కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మౌర్య మాట్లాడుతూ నగరంలో నీటి కుంటలు, నీటి నిల్వ ప్రాంతాల్లో ఎక్కువగా దోమలు వృద్ధి చెందుతున్నాయని అన్నారు. వాటిని నివారించేందుకు మనుషులు వెళ్లలేని నీటి కుంటలు, నిల్వ నీటి ప్రాంతాల్లో డ్రోన్ల సాయంతో మందును పిచికారీ చేస్తున్నామన్నారు. నిల్వ నీటిలోని దోమ లార్వాలను నాశనం చేయడం ద్వారా దోమల పెరుగుదలను నియంత్రించ వచ్చునని అన్నారు. అధికారులు గుర్తించిన దోమల వృద్ధి ఎక్కువగా ఉన్న 32ప్రాంతాలతో పాటు మొత్తం 209 ఎకరాల్లో పైరోసిస్ ఆయిల్ ఎమల్సన్ మందును 1:4 నిష్పత్తిలో పిచికారీ చేస్తున్నామని అన్నారు. ప్రతి రోజూ 20 ఎకరాల్లో ఈ మందులు చల్లే కార్యక్రమం చేస్తామని అన్నారు. అలాగే వినాయక చవితి నిమజ్జనానికి జరుతున్న ఏర్పాట్లను ఇంజినీరింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అన్ని పనులు గడువు లోపు పూర్తి చేయాలని, భక్తులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా ఏర్పాట్లు ఉండాలని అన్నారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ మోహన్, మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ రెడ్డి, సెక్రటరీ అజయ్ తదితరులు ఉన్నారు.

మత్తు రహిత తిరుపతే లక్ష్యం : ఎస్పీ

విశాలాంధ్ర - తిరుపతి సిటీ: మాదకద్రవ్య రహిత జిల్లాగా తిరుపతి రూపకల్పనే లక్ష్యమని జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు అన్నారు. తిరుపతి ఎస్వీయూ ఎన్ఎస్ఎస్ విభాగం, పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక ర్యాలీ ఎస్వీ యూనివర్సిటీ పరిపాలన భవనం నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు జరిగింది. ఈ ర్యాలీకి ముఖ్యఅతిథిగా ఎస్పీ సుబ్బరాయుడు హాజరయ్యారు. ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య అప్పారావు, ఎస్వీయూ రిజిస్టర్ భూపతి నాయుడుతో కలిసి జెండా ఊపి, ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశంలో ఉన్న సవాళ్లలో మత్తు పదార్థాలు ఒక ముఖ్యమైనదని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పెనుభూతాన్ని సమూలంగా పారద్రోయాలనే ముఖ్య ఉద్దేశంతో కేంద్రం 'నాషా ముక్త్ భారత్ అభియాన్' కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. అందులో భాగంగానే శనివారం తిరుపతి ఎస్వీయూ విద్యార్థులు, పోలీస్ డిపార్ట్మెంట్ సంయుక్తంగా మాదకద్రవ్య రహిత ఆంధ్ర ప్రదేశ్, మాదక ద్రవ్య రహిత తిరుపతి, డ్రగ్స్ రహిత ఎస్వీయూ లక్ష్యంగా ర్యాలీని చేపట్టామన్నారు. ఈ ర్యాలీ ద్వారా డ్రగ్స్ దుర్వినియోగం వలన కలిగే పర్యవసానాలను ప్రజలకు అవగాహన కల్పించి, సమాజంలో ఎవరినీ డ్రగ్స్ వాడనీయకుండా చేసి, తిరుపతి జిల్లాలో మాదకద్రవ్యాలను సమూలంగా నిర్మూలించడానికి కృషి చేస్తామన్నారు. యువత భారతదేశ సంపద.. మీరు దేశ అభివృద్ధికి వెన్నెముకగా ఉండాలే తప్ప భవిష్య త్తును పాడు చేసుకోకూడదని, అందరూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాలి అని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ప్రతి జిల్లాలో యాంటీ డ్రగ్స్ స్పెషల్ టాస్కోర్స్ ఏర్పాటు చేయాలని ఇది వరకే ఆదేశాలు ఇచ్చారని అన్నారు. అందులో భాగంగా జిల్లాలో ఒక సీఐ ఆధ్వర్యంలో ఇప్పటికే స్పెషల్ టాస్క్ ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతిరోజు జిల్లాలో ఎక్కడో ఒకచోట గంజాయి, మత్తు పదార్థాలను అడ్డుకుంటూ నిర్మూలనకై అహర్నిశలు పాటు పడుతున్నారన్నారు.

సమాజంలో డ్రగ్స్ అనే మహమ్మారిని నిర్మూలించాలంటే ప్రజలు, యువత, విద్యార్థులు, మీడియా సహకారం చాలా అవసరమని ఎస్పీ అన్నారు. అందరి సహకారంతోనే శ్రీ వెంకటేశ్వర స్వామి వారు కొలువైన తిరుపతి నగరంలో ఎలాంటి దురాచారాలు లేకుండా డ్రగ్స్‌ను సమూలంగా రూపుమాపుతామని, డ్రగ్స్ అమ్మే వారిపై, వినియోగదారులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో డ్రగ్స్ అమ్మే వారిపై పీడీ యాక్ట్ ప్రయోగించి నిలువరిస్తామన్నారు. ప్రజలకు మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలిస్తే హెల్ప్‌లైన్ నెంబర్ 80999 99977, లేదా డయల్ 100, 14446కు సమాచారం ఇవ్వాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఎస్వీయూ ఇన్చార్జ్ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్టార్ భూపతి నాయుడు, ఎన్ఎస్ఎస్ విభాగానికి, విద్యార్థులకు ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటరావు,డీఎస్పీలు వెంకటనారాయణ, రామకృష్ణ చారి పాల్గొన్నారు.

ఇకనైనా న్యాయం జరిగేనా..?

- మండల ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు బాధితులు ఆవేదన
- బూదూరు రెవెన్యూ రికార్డులు తారుమారుపై విచారణ
- ముచ్చటగా మూడోసారి రెవెన్యూ కోర్టు - తేలని న్యాయం...
- అధికారులు బాధితులకు అండగా ఉంటారా...? నాయకుల ఒత్తిడులకు లొంగుతారా..!
- డివి సత్రంలో బయటకు వస్తున్న భూకబ్జాలు

విశాలాంధ్ర - దొరవారిసత్రం :

గత కొంతకాలం నుండి భూ రికార్డులను తారుమారు చేసి ఒకరి పొలాలను మరొకరిపై రెవెన్యూ రికార్డులో పేర్లు మార్చేస్తు రిజిస్ట్రేషన్‌లు చేసుకున్నారంటు వస్తున్న వివాదాలు రోజు రోజుకి తారాస్థాయికి చేరుకుంటున్నాయి. తిరుపతి జిల్లా దొరవారిసత్రం మండల పరిధిలోని బూదూరు గ్రామ ంలోని దళితుల భూములు రికార్డులు తారు మారు చేశారంటూ విశాలాంధ్ర జాతీయ దినపత్రికలో వరస కథనాలు వస్తున్నాయి. ఈ వరస కథనాలకు స్పందించి శనివారం దొరవారిసత్రం తాతహ సీల్దార్ కార్యాలయంలో మండల ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శైలకుమారి ఆధ్వ ర్యంలో రెవిన్యూ కోర్టును ఏర్పాటుచేశారు. బూదూరు గ్రామానికి చెందిన బాధితుడు సుబ్ర హ్మణ్యం రెడ్డి, సుబ్బరత్నమ్మల భూములపై రెవిన్యూ కోర్టును ఏర్పాటుచేశారు. ఈ రెవెన్యూ కోర్టుకు భాధితులు సుబ్రహ్మణ్యంరెడ్డి, సుబ్రత్నమ్మ, భూములు కొనుగోలు చేసిన రవీంద్ర నాయుడు, మస్తానమ్మలు తాసిల్దార్ శైలకుమారి హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు తహసిల్దార్ కార్యాలయంలో రెవిన్యూ కోర్టును ఏర్పాటు చేయగా ఇరు వర్గాలు హాజరై ఒకరిపై ఒక్కరు వాదపదనాలు చేసుకున్నారు. 2014లో మాకు తెలియ కుండా మా భూములను అమ్మేస్తున్నట్లు నకిలీ డాక్యుమెంట్లు సృష్టి ంచి ఆర్వో ఆర్‌లో మా పొలాన్ని స్వాధీనం చేసుకోవ డానికి ప్రయ త్నం చేస్తున్నా రని బాధితులు ఆరోపించారు. ఇరు వర్గాల వాదప ్రదనాలను విని విచారించి న్యాయం చేస్తానని రెవెన్యూ అధికారులు తెలిపారు. ఈ రెవిన్యూ కోర్టుకు డిప్యూటీ తాసిల్దార్ గోపిరెడ్డి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రాయల్, విఆర్ఓ మురళి, తదిత రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. భూ రికార్డుల తారుమారుపై పలు అర్జీలు ... దొరవారిసత్రం మండలం బూదూరు గ్రామంలో రికార్డు లను తారుమారు చేసి ఒకరి పొలాలను మరొకరుపై రికార్డులను మార్చి రిజిస్ట్రేషన్ చేసుకున్నారంటూ తాసిల్దార్ శైల కుమారికి వినతి పత్రాలు అందుతున్నాయి. ఇప్పటికే బూదూరు గ్రామానికి చెందిన సాలు రంగయ్య, దామ వెంకట రమణమ్మ, ఆలవారి రమణమ్మ, ఎం రామయ్య, సాలు రాధాయ్య, సాలు దొరబాబు, అలవారి గోపాల్, చెంబేటి మునికృష్ణయ్య, చుక్కల శంక రమ్మ తాసిల్దార్ శైల కుమారి కు అర్జీలు ఇచ్చిన విషయం తెలిసిందే. తవ్వే కొద్ది అక్రమాలు వెలుగులోకి.. బూదూరు దళితుల భూముల ను కొంతమంది భూ స్వాములు రెవెన్యూ అధికారులు అండ దండ లతో తారుమారు చేసి అట్టే కాజేశారు. ఈ భూముల వ్యవహారం నూతనంగా బాధితులు చేపట్టిన తాసిల్దార్ శైలు కుమారి బాధితులు మొర్ర పెట్టుకోవడంతో క్షేత్రస్థాయిలో విచారిం చగా ఒక్కసారిగా గ్రామంలో చోటుచేసుకున్న అవినీతి బాగోతాలు బయటపడు తున్నాయి. ఇప్పటికే రెండుసార్లు రెవెన్యూ కోర్టును ఏర్పాటు చేసిన భూస్వాములు హాజరు కాకపోవడం రెవెన్యూ కోర్టు వాయిదా పడింది. ఈ ఈసారి కచ్చితంగా రెవిన్యూ కోర్టు జరగాల్సిందేనని గట్టిగానే జరిపారు. అయితే ఈ న్యాయ దేవత బాధితులకు అండగా ఉండి న్యాయం చేస్తారా..లేదా రాజకీయ నాయకుల ఒత్తిడి లకు లొంగిపోతారా అనేది వేచి చూడాలి.